


# కెరటం న్యూస్

(సామాన్యుడి ఆయుధం)




Published from.. Hyderabad, Khammam, Warangal, Nalgonda

సంపుటి : 04 సంచిక :180 | గురువారం 03 జులై 2025 | ఎడిటర్ : వనం నాగయ్య | పేజీలు : 4 ఫోన్ : 9441877695



2 లో

# విద్య, వైద్యానికే అధిక ప్రాధాన్యం: సీఎం రేవంత్

- ఏఐజీ హాస్పిటల్ ప్రారంభించిన సీఎం రేవంత్
- డాక్టర్ నాగేశ్వర్ రెడ్డి భారతరత్నకు అర్హుడు
- ఆరోగ్యశ్రీ కింద పేదలకు రూ.10 లక్షల వరకు ఉచిత వైద్యం
- హెల్త్ టూరిజం హబ్‌గా హైదరాబాద్ అభివృద్ధి – తెలంగాణ రైజింగ్ 2047లో చాప్టర్
- ఉస్మానియా సహా 7 వేల పడకల సామర్థ్యంతో ప్రభుత్వ ఆసుపత్రుల నిర్మాణం కొనసాగుతుంది
- వైద్య రంగానికి రూ.11,500 కోట్లు -విద్యకు రూ.21,500 కోట్లు కేటాయించిన ప్రభుత్వం
- ఒక్క నెల రోజులు ప్రభుత్వ ఆసుపత్రిలో పని చేయండి అని ప్రైవేట్ డాక్టర్లకు సీఎం పిలుపు

**న్యూస్ డెస్క్, 02 జులై (కెరటం న్యూస్):** బంజారాహిల్స్‌లో ఏఐజీ ఆస్పత్రిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. నగర ప్రజలకు రెండో అతిపెద్ద హాస్పిటల్‌ను అందుబాటులోకి తీసుకొచ్చినందుకు డాక్టర్ నాగేశ్వర్ రెడ్డిని అభినందించారు. హైదరాబాద్, తెలంగాణకు నాగేశ్వర్ రెడ్డి గొప్ప పేరు తీసుకొచ్చారని.. ఆయన సేవలను గుర్తించి కేంద్రప్రభుత్వం పద్మవిభూషణ్ ఇచ్చిందని తెలిపారు. నాగేశ్వర్ రెడ్డి భారతరత్నకు అర్హులన్నారు. ఆయనకు భారతరత్న వచ్చేలా తెలంగాణ నుంచి తన వంతు ప్రయత్నం చేస్తానని చెప్పారు. 66 దేశాల నుంచి పేషంట్స్ ఏఐజీ ఆసుపత్రిలో చికిత్సకు వస్తున్నారని ఇది గర్వకారణమన్నారు.

తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్ రూపొందిస్తున్నామని.. అందులో హెల్త్ టూరిజం ఒక చాప్టర్‌గా ఉంటుందని సీఎం తెలిపారు. హైదరాబాద్‌ను హెల్త్ టూరిజం హబ్‌గా మార్చేందుకు ప్రయత్నిస్తున్నామని.. అందులో భాగంగానే డాక్టర్ నోరి దత్తాత్రేయుడిని క్యాన్సర్ కేర్ సలహాదారుడిగా నియమించామన్నారు.

## టెన్త్ చదివిన ప్రతి స్టూడెంట్ ఇంటర్ చదవాల్సిందే



2 లో

**న్యూస్ డెస్క్, 02 జులై (కెరటం న్యూస్):** పదవ తరగతి పాస్ అయిన ప్రతి విద్యార్థి తప్పనిసరిగా ఇంటర్మీడియట్ పూర్తి చేసేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. 10వ తరగతిలో పెద్ద సంఖ్యలో ఉత్తీర్ణత కనిపిస్తున్నప్పటికీ ఇంటర్మీడియట్ పూర్తయ్యే సరికి ఆ సంఖ్య గణనీయంగా తగ్గిపోవడానికి గల కారణాలను అధ్యయనం చేసి వాటి పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు.

## ఆపరేషన్ కగార్ పేరుతో ఆదివాసీలను తరిమేస్తున్నారు : మంత్రి సీతక్క



2 లో

**న్యూస్ డెస్క్, 02 జులై (కెరటం న్యూస్):** ఆపరేషన్ కగార్ పేరుతో ఆదివాసీలను బీజేపీ ప్రభుత్వం బలవంతంగా తరిమివేస్తోందని మంత్రి సీతక్క అన్నారు. ఆదివాసీల అణచివేతలో భాగంగానే ఛత్తీస్ గఢ్ రాష్ట్రఎక్సైజ్ శాఖ మాజీ మంత్రి కవాసీ లఖ్మాపై తప్పుడు కేసులు నమోదు చేశారని ఆరోపించారు.

## ఎట్టి పరిస్థితుల్లో వారి నమ్మకాన్ని వమ్ము చేయొద్దు: మంత్రి పొంగులేటి ఆదేశం



2 లో

**న్యూస్ డెస్క్, 02 జులై (కెరటం న్యూస్):** ఇందిరమ్మ ఇండ్లు, భూభారతి అమలులో కలెక్టర్లే మార్గదర్శకులు అని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సూచించారు. బుధవారం సచివాలయంలోని తన కార్యాలయంలో నిర్మల్, నారాయణపేట్, జోగులాంబ గద్వాల్, ములుగు, జయశంకర్ భూపాలపల్లి, భద్రాద్రి కొత్తగూడెం, మంచిర్యాల, వనపర్తి జిల్లాల కలెక్టర్లతో భూభారతి, ఇందిరమ్మ ఇండ్లపై సమీక్షించారు.

## రేవంత్ పదవికి వాళ్లే ఎసరు పెడుతున్నారు : ఎంపీ లక్ష్మణ్



2 లో

**న్యూస్ డెస్క్, 02 జులై (కెరటం న్యూస్):** బీఆర్ఎస్, కాంగ్రెస్ కలవాలని రాష్ట్రమంత్రులు ప్రయత్నిస్తున్నారంటూ బీజేపీ ఎంపీ లక్ష్మణ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. సీఎం రేవంత్ రెడ్డి పదవికి మంత్రులే ఎసరు పెడుతున్నారని, రెండు పార్టీలు కలిసి పనిచేయాలని పావులు కదుపుతున్నారని ఆరోపించారు. రేవంత్ రెడ్డి మంత్రుల్ని ఏమీ అనలేక బీజేపీ పై విమర్శలు చేస్తున్నారని ఎద్దేవా చేశారు. తెలంగాణకు నీటి కేటాయింపుల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్ అన్యాయం చేశాయన్నారు. రాష్ట్రంలో సెంటిమెంట్ ను రెచ్చగొట్టేందుకే బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు తెరపైకి బనకచర్ల అంశాన్ని తీసుకొచ్చాయన్న ఆయన.. రెండు పార్టీలు డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నాయని విమర్శలు గుప్పించారు.

## ఫార్ములా ఈ-కార్ రేస్ కేసు.. అర్వింద్‌కుమార్‌కు మరోసారి ఏసీబీ నోటీసులు



2 లో

## సీఎం ఇచ్చిన మాట ప్రకారం బాధిత కుటుంబాలను ఆదుకుంటాం :టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్



2 లో

## ఆ హామీ ఏమైంది రేవంత్ రెడ్డి? - కేటీఆర్



2 లో

**న్యూస్ డెస్క్, 02 జులై (కెరటం న్యూస్):** హైదరాబాద్ ఫార్మాసిటీ భూములలో కాంగ్రెస్ పార్టీ నేతల దోపిడి పట్ల భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల్లో గెలవగానే ఫార్మాసిటీ ప్రాజెక్టును రద్దు చేసి, భూములను రైతన్నలకు తిరిగి ఇస్తామని చెప్పిన హామీ ఏమైందని సీఎం రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. రంగారెడ్డి జిల్లాలో ఫార్మాసిటీ కోసం భూములు ఇచ్చిన వారికి హక్కుగా రావాల్సిన ఇంటి స్థలాలను ఏడాదిన్నరగా ఇవ్వడం లేదని, మీర్‌ఖాన్‌పేటలోని లేఅవుట్‌లో రైతులకు పొజీషన్ ఇస్తామని చెప్పినా అది కార్యరూపం దాల్చలేదని విమర్శించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీని తుంగలో తొక్కిన ముఖ్యమంత్రి, తమ కాంగ్రెస్ లీడర్లతో కలిసి ఫార్మాసిటీ భూములను కొట్టేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## రాష్ట్రాన్ని భ్రష్టుపట్టించిన రేవంత్ ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ ఫైర్



2 లో

**న్యూస్ డెస్క్, 02 జులై (కెరటం న్యూస్):** ఖమ్మం బ్యూరో, 02 జులై (కెరటం న్యూస్): తెలంగాణ రాష్ట్రాన్ని అధికారం లోకి వచ్చిన అతి కొద్ది రోజుల్లోనే భ్రష్టు పట్టించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని తెలంగాణ ప్రజలు క్షమించరని ఎమ్మెల్సీ, బీఆర్ఎస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు తాత మధుసూదన్ విమర్శించారు. నేలకొండపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్సీ, ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్.

కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో ఎన్నో హామీలు ఇచ్చి ఏ ఒక్క హామీ కూడా పూర్తిగా అమలు చేయలేని దౌర్భాగ్య పరిస్థితిలో ఉంది. స్వాతంత్రం వచ్చిన తరువాత ఇంత తొందరగా భ్రష్టు పట్టిన ప్రభుత్వం తెలంగాణా కాంగ్రెస్ ప్రభుత్వం ముగ్గురు మంత్రులు ప్రాతినిధ్యం వ్యవహరిస్తున్న ఈ జిల్లాకి, వారు ఉద్దరించింది కూడా ఏమి లేదు. కేసీఆర్ తెలంగాణ వచ్చిన తరువాత భక్త రామదాసు ప్రాజెక్ట్ ను రికార్డు టైమ్ లో మొదటగా పూర్తి చేశారు. 67లక్షల ఎకరాలకు నీళ్లు ఇవ్వాలని సీతా రామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ ప్రారంభించి 90శాతం పనులు పూర్తి చేస్తే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత ఒక తట్టెడు మట్టి కూడా తీయని కాంగ్రెస్ ప్రభుత్వం.

## దేశంలోనే తొలిసారి.. తెలంగాణ నుంచే శ్రీకారం

- దేశంలోనే తొలిసారి గ్రామ శాఖ అధ్యక్షులతో ఖర్గే భేటీ: తెలంగాణకే మొదటి గౌరవం
- జూలై 4న ఖర్గే సభ విజయవంతం చేయండి: ఎల్బీ స్టేడియంలో భారీ కాంగ్రెస్ సమ్మేళనం – ఏర్పాట్లు పర్యవేక్షించిన భట్టి
- తెలంగాణ నుంచి దేశవ్యాప్తంగా గ్రామస్థాయి కాంగ్రెస్ సమ్మేళనాలకు శ్రీకారం
- ఖర్గేతో నేరుగా మాట్లాడే అరుదైన అవకాశం: నాయకులు భారీగా హాజరు అవ్వాలి – డిప్యూటీ సీఎం భట్టి పిలుపు



**న్యూస్ డెస్క్, 02 జులై (కెరటం న్యూస్):** హైదరాబాదులోని ఎల్బీ స్టేడియంలో ఈనెల 4న ఏర్పాటు చేస్తున్న కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే సభను విజయవంతం చేయాలని గ్రామశాఖ అధ్యక్షుడి నుంచి మొదలు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పిలుపునిచ్చారు. ఈనెల 4న ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గే పర్యటన నేపథ్యంలో బుధవారం ఆయన రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, హైదరాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్, రంగారెడ్డి జిల్లా ఇన్చార్జి మంత్రి శ్రీధర్ బాబు, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు రోహిన్ రెడ్డిలతో కలిసి ఏర్పాట్లను పర్యవేక్షించి మీడియాతో మాట్లాడారు.

## రిజర్వేషన్లు అమలు తర్వాతే ఎన్నికలు నిర్వహించాలి

- బీసీ రిజర్వేషన్లపై కేంద్రాన్ని ఒప్పించాలన్న కవిత
- ఖమ్మం ఉద్యమాల ఖిల్లా.. ప్రజలు రిజర్వేషన్ ఉద్యమానికి మద్దతు ఇవ్వాలి
- వైరా బీఆర్ఎస్ కార్యకర్తలపై అక్రమ కేసులు – కాంగ్రెస్ ప్రభుత్వంపై మండిపడ్డ కవిత
- జులై 17న రైలు రోకోకు బీఆర్ఎస్ పిలుపు



2 లో

## కొండా సురేఖ రాజీనామా చేయాలి : నన్నపనేని నరేందర్



2 లో

**న్యూస్ డెస్క్, 02 జులై (కెరటం న్యూస్):** గులాబీ పార్టీ మాజీ నన్నపనేని నరేందర్ షాకింగ్ కామెంట్స్ చేశారు. కొండా సురేఖ రాజీనామా చేయాలి లేదా ఆమెను డిస్మిస్ చేయాలని డిమాండ్ చేశారు నన్నపనేని నరేందర్. రూ. 70 కోట్లు ఖర్చు చేసి గెలిచామని కొండా మురళి చెప్పడం ఆయన అహంకారానికి నిదర్శనం అన్నారు. కొండా దంపతులు ప్రజాస్వామ్యాన్ని, భారత రాజ్యాంగ వ్యవస్థను ఖూనీ చేశారని మండిపడ్డారు. కొండా మురళి మాటలకు సురేఖ సమాధానం చెప్పాలన్నారు నన్నపనేని నరేందర్.

## దేశంలోనే తొలిసారి.. తెలంగాణ నుంచే శ్రీకారం

మొదటి పేజీ తరువాయి

గ్రామ శాఖ అధ్యక్షులతో అఖిలభారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే నేరుగా సమావేశం కావడం దేశంలోనే ఇది మొదటిసారి అని డిప్యూటీ సీఎం వివరించారు. తెలంగాణ రాష్ట్రం అనంతరం దేశవ్యాప్తంగా ఈ తరహా కార్యక్రమం ఉంటుందని తెలిపారు. ఇంతటి ప్రాముఖ్యత ఉన్న సభ నేపథ్యంలో పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నట్లు డిప్యూటీ సీఎం వివరించారు. నాలుగో తేదీన సాయంత్రం మూడు గంటలకల్లా రాష్ట్రంలోని కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు, మండల శాఖ అధ్యక్షులు, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులు ఒకరికి మరొకరు సమాచారం చేర వేసుకొని సమన్వయంతో సభకు విచ్చేసి విజయవంతం చేయాలని డిప్యూటీ సీఎం పిలుపునిచ్చారు.

గ్రామ శాఖ అధ్యక్షులతో ఏఐసీసీ అధ్యక్షుడు మాట్లాడే కార్యక్రమానికి మొదటి అవకాశం తెలంగాణ రాష్ట్రానికి ఇచ్చినందుకు అఖిలభారత కాంగ్రెస్ కమిటీకి ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశం ద్వారా ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతో నేరుగా కలిసి మాట్లాడే అవకాశం ఉన్న నేపథ్యంలో కాంగ్రెస్ నేతలు పెద్ద ఎత్తున తరలిరావాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కాంగ్రెస్ నేతలకు పిలుపునిచ్చారు.

## కొండా సురేఖ రాజీనామా చేయాలి

### : నన్నపనేని నరేందర్

**న్యూస్ డెస్క్, 02 జులై (కెరటం న్యూస్):** గులాబీ పార్టీ మాజీ నన్నపనేని నరేందర్ షాకింగ్ కామెంట్స్ చేశారు. కొండా సురేఖ రాజీనామా చేయాలి లేదా ఆమెను డిస్మిస్ చేయాలని డిమాండ్ చేశారు నన్నపనేని నరేందర్. రూ.70 కోట్లు ఖర్చు చేసి గెలిచామని కొండా మురళి చెప్పడం ఆయన అహంకారానికి నిదర్శనం అన్నారు. కొండా దంపతులు ప్రజాస్వామ్యాన్ని, భారత రాజ్యాంగ వ్యవస్థను ఖూనీ చేశారని మండిపడ్డారు. కొండా మురళి మాటలకు సురేఖ సమాధానం చెప్పాలన్నారు నన్నపనేని నరేందర్.

ఇది ఇలా ఉండగా మంత్రి కొండా సురేఖపై ఎన్నికల కమిషన్ కు ఫిర్యాదు చేశారు మాజీ ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్. అనర్హత వేటు వేయాలని ఎన్నికల కమిషన్ కి ఫిర్యాదు చేశారు. బీఆర్ఎస్ పార్టీ కార్యదర్శి భరత్ కుమార్ తో కలిసి రాష్ట్ర ఎన్నికల అధికారి హరి సింగ్ కు ఫిర్యాదు చేశారు మాజీ ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్. ఓటర్లను ప్రలోభపెట్టి డబ్బుతో ఓట్లు కొనుగోలు చేసి గెలవడం అనైతికమని వెల్లడించారు నన్నపనేని నరేందర్.

## విద్య, వైద్యానికే అధిక ప్రాధాన్యం: సీఎం రేవంత్

మొదటి పేజీ తరువాయి

తెలంగాణ రాష్ట్రం చేపట్టే ప్రణాళికలో డాక్టర్ నాగేశ్వర్ రెడ్డిని కూడా భాగస్వాములు కావాల్సిందిగా ముఖ్యమంత్రి కోరారు. ఆరోగ్యశ్రీ ద్వారా రూ. 10 లక్షల వరకు ప్రభుత్వం పేదలకు ఉచిత వైద్యం అందిస్తోందన్నారు. సమస్య రాకుండా ముందు జాగ్రత్తలు చేపట్టాల్సిన అవసరం ఉందని.. ఇందుకు సరైన విధానంతో ముందుకు వెళుతున్నామని వెల్లడించారు. సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ మహిళలకు హెల్త్ ప్రొఫైల్ కార్డును క్రియేట్ చేయాలని భావిస్తున్నామన్నారు. ఒక యూనిక్ ఐడీతో ఈ హెల్త్ ప్రొఫైల్ కార్డులు ఉంటాయని తెలిపారు. ఒకప్పుడు ఉన్న ఫ్యామిలీ డాక్టర్ వ్యవస్థపోయి ఇప్పుడు స్పెషలిస్ట్ డాక్టర్స్ రోజులు వచ్చాయన్నారు. హెల్త్ ప్రొఫైల్ క్రియేట్ చేయడం ద్వారా దీన్ని బ్రేక్ చేయొచ్చని సీఎం అన్నారు. ప్రపంచ దేశాలతో పోటీ పడగలుగుతున్నామని చెప్పడానికే మిస్ వరల్డ్ పార్టిసిపెంట్స్‌కు ఏఐజీ హాస్పిటల్ విజిట్ లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేశామని ముఖ్యమంత్రి తెలిపారు.


రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో ప్రభుత్వ ఆసుపత్రులు నిర్మాణంలో ఉన్నాయన్నారు. గోశామహల్‌లో నూతన ఉస్మానియా ఆసుపత్రిని నిర్మించబోతున్నామని.. పనులు కూడా ప్రారంభమయ్యాయని అన్నారు. నిర్మాణంలో ఉన్న వివిధ ఆసుపత్రులు పూర్తైతే మొత్తం 7 వేల పడకలు అందుబాటులోకి వస్తాయని చెప్పారు. కార్పొరేట్ ఆసుపత్రులతో పోటీపడి ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యం అందిస్తామని స్పష్టంచేశారు. వైద్య రంగం అభివృద్ధికి రూ.11500 కోట్లు కేటాయించామని.. రూ.21500 కోట్లు విద్యా రంగం అభివృద్ధికి కేటాయించామని తెలిపారు. పేదలకు ఉచిత వైద్యం, నాణ్యమైన విద్య అందించాలనే ప్రణాళికలతో ముందుకు వెళ్తున్నాని పేర్కొన్నారు. వైద్యులు ఏడాదిలో ఒక నెల రోజులు సామాజిక బాధ్యతగా ప్రభుత్వ ఆసుపత్రులలో సేవలందించాలన్నారు. సాంకేతిక రంగంలో ప్రపంచంలో హైదరాబాద్ కూడా ఒక వేదికగా మారిందని అన్నారు. మిడిల్ ఈస్ట్ దేశాల నుంచి హైదరాబాద్‌కు డైరెక్ట్ కనెక్టివిటీ పెంచేలా కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడుతున్నామని.. కనెక్టివిటీ పెరిగితే హైదరాబాద్ మరింత అభివృద్ధి చెందుతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

## రేవంత్ పదవికి వాళ్లే ఎసరు పెడుతున్నారు

### : ఎంపీ లక్ష్మణ్

**న్యూస్ డెస్క్, 02 జులై (కెరటం న్యూస్):** బీఆర్ఎస్ , కాంగ్రెస్ కలవాలని రాష్ట్రమంత్రులు ప్రయత్నిస్తున్నారంటూ బీజేపీ ఎంపీ లక్ష్మణ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. సీఎం రేవంత్ రెడ్డి పదవికి మంత్రులే ఎసరు పెడుతున్నారని, రెండు పార్టీలు కలిసి పనిచేయాలని పావులు కదుపుతున్నారని ఆరోపించారు. రేవంత్ రెడ్డి మంత్రుల్ని ఏమీ అనలేక బీజేపీ పై విమర్శలు చేస్తున్నారని ఎద్దేవా చేశారు. తెలంగాణకు నీటి కేటాయింపుల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్ అన్యాయం చేశాయన్నారు. రాష్ట్రంలో సెంటిమెంట్ ను రెచ్చగొట్టేందుకే బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు తెరపైకి బనకచర్ల అంశాన్ని తీసుకొచ్చాయన్న ఆయన.. రెండు పార్టీలు డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నాయని విమర్శలు గుప్పించారు. నీటి కేటాయింపులపై ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులైన రేవంత్ రెడ్డి, చంద్రబాబు నాయుడు కూర్చుని మాట్లాడుకోవాలని సలహా ఇచ్చారు. సమస్యలు పరిష్కారం అవ్వకపోతే కేంద్రం పెద్దన్న పాత్ర పోషిస్తుందని ఎంపీ లక్ష్మణ్ తెలిపారు.

## ఆపరేషన్ కగార్ పేరుతో ఆదివాసీలను తరిమేస్తున్నారు: మంత్రి సీతక్క



**న్యూస్ డెస్క్, 02 జులై (కెరటం న్యూస్):** ఆపరేషన్ కగార్ పేరుతో ఆదివాసీలను బీజేపీ ప్రభుత్వం బలవంతంగా తరిమివేస్తోందని మంత్రి సీతక్క అన్నారు. ఆదివాసీల అణచివేతలో భాగంగానే ఛత్తీస్ గఢ్ రాష్ట్రఎక్సైజ్ శాఖ మాజీ మంత్రి కవాసీ లఖ్మాపై తప్పుడు కేసులు నమోదు చేశారని ఆరోపించారు. ఛత్తీస్‌గఢ్ రాజధాని రాయపూర్ సెంట్రల్ జైలు లో ఇవాళ కవాసీ లఖ్మాను ట్రైకార్ చైర్మన్, ఆదివాసి కాంగ్రెస్ జాతీయ ఉపాధ్యక్షుడు బెల్లయ్య నాయక్, తదితర నేతలతో కలిసి ఇవాళ సీతక్క లఖ్మాను పరామర్శించారు. ఆయన కుటుంబ సభ్యులకు, అనుచరులకు సంఘీభావం తెలిపిన అనంతరం స్థానిక మీడియాతో మాట్లాడుతూడూ.. మాజీ మంత్రి, ఆరు సార్లు ఎమ్మెల్యే, ఆదివాసిల అగ్ర నేత కవాసీ లఖ్మాని అకారణంగా పోలీసులు అరెస్టు చేశారని విమర్శించారు. రాజకీయ కక్షసాధింపు చర్యల్లో భాగంగానే లఖ్మాని బీజేపీ ప్రభుత్వం అక్రమ కేసులతో వేధిస్తుందని మండిపడ్డారు. నిరాధారమైన కేసులు పెట్టి వేధింపులకు గురి చేస్తున్నారని ఏలాంటి సాక్షాదారాలులేకుండానే తప్పుడు కేసులతో ఆరు నెలలుగా జైలులో పెట్టారని మండిపడ్డారు. కవాసీ లఖ్మా కుటుంబానికి కాంగ్రెస్ అండగా నిలుస్తోందని ఆయనకు న్యాయం జరిగే వరకు కాంగ్రెస్ పక్షాన పోరాటం కొనసాగుతోంది.

## ఫార్ములా ఈ-కార్ రేస్ కేసు.. అర్వింద్‌కుమార్‌కు మరోసారి ఏసీబీ నోటీసులు



**న్యూస్ డెస్క్, 02 జులై (కెరటం న్యూస్):** ఐఏఎస్ అధికారి అర్వింద్‌కుమార్‌కు ఏసీబీ అధికారులు మరోసారి నోటీసులు ఇచ్చారు. ఫార్ములా ఈ-కార్ రేస్ కేసుకు సంబంధించి గురువారం ఉదయం 11.30గంటలకు విచారణకు హాజరుకావాలని నోటీసుల్లో పేర్కొన్నారు. మాజీ మంత్రి కేటీఆర్ ఇచ్చిన వాంగ్మూలం ఆధారంగా అర్వింద్ కుమార్‌కు ఏసీబీ నోటీసులు ఇచ్చింది. నెలరోజులపాటు విదేశాల్లో ఉన్న అర్వింద్.. జూన్ 30న హైదరాబాద్‌కు వచ్చారు. ఈ నేపథ్యంలోనే అతడికి ఏసీబీ నోటీసులు జారీ చేసింది.

## టెన్త్ చదివిన ప్రతి స్టూడెంట్ ఇంటర్ చదవాల్సిందే: సీఎం రేవంత్

మొదటి పేజీ తరువాయి

బుధవారం ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ (ICCC)లో విద్యా శాఖపై సీఎం రేవంత్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు కీలక సూచనలు చేశారు.

ప్రతి విద్యార్థి జీవితంలో ఇంటర్మీడియట్ దశ కీలకమైనందున, ఆ దశలో విద్యార్థికి సరైన మార్గదర్శకత్వం అందించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. ఇతర రాష్ట్రాల్లో 9 వ తరగతి నుంచి 12వ తరగతి వరకు అమలు చేస్తున్నారని, అందువల్ల అక్కడ డ్రాపౌట్స్ సంఖ్య తక్కువగా ఉందని అధికారులు వివరించారు. అలాంటి రాష్ట్రాల్లో అనుసరిస్తున్న విధానాలను అధ్యయనం చేసి సమగ్ర నివేదిక సమర్పించాలని ఆదేశించారు. ఈ విషయంలో విద్యా కమిషన్, ఆ విభాగంలో పని చేసే ఎన్జీవోలు, పౌర సమాజం సూచనలు, సలహాలను పరిగణనలోకి తీసుకోవాలని సూచించారు.

ఇంటర్మీడియట్ విద్యను పటిష్టపరచడానికి శాసనసభలోనూ చర్చకు పెడతామని, ఇంటర్‌లో విద్యార్థుల చేరికతో పాటు వారి హాజరుపైనా దృష్టిపెట్టాలన్నారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నమూనాలను ఈ సందర్భంగా సీఎం పరిశీలించారు. ప్రతి పాఠశాల ఆవరణలో భారీ జాతీయ జెండా ఏర్పాటు చేయాలని సూచించారు. పాఠశాలల నిర్మాణం ప్రక్రియను వేగవంతం చేయాలని, నిర్మాణాల ప్రగతిపై ప్రతి వారం తనకు నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించారు.

ప్రతి నియోజకవర్గంలో బాలురకు ఒకటి, బాలికలకు ఒకటి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్స్ స్కూళ్ల నిర్మాణాలను చేపడతామన్నారు. ఇప్పటికే ఒక్కో పాఠశాలకు సంబంధించి స్థల సేకరణ పూర్తయినందున, రెండవ పాఠశాలకు సంబంధించిన స్థల గుర్తింపు, సేకరణ ప్రక్రియపై దృష్టి సారించాలని ఆదేశించారు. వీరనారి చాకలి ఐలమ్మ మహిళా విశ్వవిద్యాలయం నిర్మాణ నమూనాను పరిశీలించిన సీఎం రేవంత్.. పలు మార్పులను సూచించారు. సాధ్యమైనంత త్వరగా టెండర్ల ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు.

## ఎట్టి పరిస్థితుల్లో వారి నమ్మకాన్ని వమ్ము చేయొద్దు: మంత్రి పొంగులేటి ఆదేశం


**న్యూస్ డెస్క్, 02 జులై (కెరటం న్యూస్):** ఇందిరమ్మ ఇండ్లు, భూభారతి అమలులో కలెక్టర్లే మార్గదర్శకులు అని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సూచించారు. బుధవారం సచివాలయంలోని తన కార్యాలయంలో నిర్మల్, నారాయణపేట్, జోగులాంబ గద్వాల్, ములుగు, జయశంకర్ భూపాలపల్లి, భద్రాద్రి కొత్తగూడెం, మంచిర్యాల, వనపర్తి జిల్లాల కలెక్టర్లతో భూభారతి, ఇందిరమ్మ ఇండ్లపై సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. పథకాలను సమర్థవంతంగా అమలు చేసి వాటి ఫలితాలు పేదలకు అందేలా చూడాలన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పడితే భూ సమస్యలకు విముక్తి లభిస్తుందని, సొంతింటి కల నెరవేరుతుందని ప్రజానీకం అత్యంత నమ్మకంతో తమకు అధికారం అప్పగించారన్నారు. వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా సీఎం రేవంత్‌రెడ్డి ఆలోచనల మేరకు భూ భారతి, ఇందిరమ్మ ఇండ్ల పథకానికి శ్రీకారం చుట్టామన్నారు.



చట్టాన్ని రూపొందించడం ఒక ఎత్తైతే.. దాన్ని అమలు చేయడం మరో ఎత్తని.. ఈ చట్టం ఫలితాలు ప్రతి పేదవానికి అందినప్పుడే సార్థకత నెరవేరుతుందన్నారు.

రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వానికి ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా ఆ ప్రభావం ఇందిరమ్మ ఇండ్లపై పడకుండా ప్రతి సోమవారం నిధులు విడుదల చేస్తున్నామని చెప్పారు. లబ్ధిదారుల ఎంపిక, ఇండ్ల మంజూరు, నిర్మాణ పనుల పర్యవేక్షణను పకడ్బందీగా పర్యవేక్షించాలన్నారు. క్షేత్రస్థాయిలో పర్యటించి ఇండ్ల నిర్మాణ పురోగతిని పరిశీలించాలని సూచించారు. అనర్హులని తేలితే ఇంటి నిర్మాణం మధ్యలో ఉన్నా రద్దు చేయడానికి వెనకాడ వద్దన్నారు. ప్రతి ఇల్లు అర్హులకే అందాలన్నారు. ఒక్కో ఇంటికి 40 మెట్రిక్ టన్నుల ఇసుక అందేలా పర్యవేక్షించాలని.. అలాగే ఇంటి నిర్మాణానికి అవసరమైన స్టీల్, సిమెంట్ ఇటుకల కోసం మండల స్థాయిలో ధరల నియంత్రణ కమిటీల్ని వీలైనంత త్వరగా ఏర్పాటు చేయాలన్నారు.

## ఆ హామీ ఏమైంది రేవంత్ రెడ్డి?: కేటీఆర్



**న్యూస్ డెస్క్, 02 జులై (కెరటం న్యూస్):** హైదరాబాద్ ఫార్మాసిటీ భూములలో కాంగ్రెస్ పార్టీ నేతల దోపిడి పట్ల భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల్లో గెలవగానే ఫార్మాసిటీ ప్రాజెక్టును రద్దు చేసి, భూములను రైతన్నలకు తిరిగి ఇస్తామని చెప్పిన హామీ ఏమైందని సీఎం రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. రంగారెడ్డి జిల్లాలో ఫార్మాసిటీ కోసం భూములు ఇచ్చిన వారికి హక్కుగా రావాల్సిన ఇంటి స్థలాలను ఏడాదిన్నరగా ఇవ్వడం లేదని, మీర్‌ఖాన్‌పేటలోని లేఅవుట్‌లో రైతులకు పొజిషన్ ఇస్తామని చెప్పినా అది కార్యరూపం దాల్చలేదని విమర్శించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీని తుంగలో తొక్కిన ముఖ్యమంత్రి, తమ కాంగ్రెస్ లీడర్లతో కలిసి ఫార్మాసిటీ భూములను కొట్టేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇవాళ ఎక్స్ వేదికగా కేటీఆర్ ఓ పోస్టు చేశారు. ఫార్మాసిటీ కోసం భూములు ఇచ్చిన రైతన్నలకు నష్టపరిహారంగా కేటాయించిన ఇండ్ల స్థలాలను కాంగ్రెస్ నేతలు తమ పేర్లపై అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకుంటున్నారని రైతన్నలకు దక్కాల్సిన ఇండ్ల స్థలాలను అతి తక్కువ రేట్లకు బలవంతంగా రిజిస్ట్రేషన్ చేసుకుంటున్నారని ఆరోపించారు. రైతన్నలకు నష్టపరిహారంగా దక్కాల్సిన దానిని కాంగ్రెస్ నేతలు ఎందుకు దోచుకుంటున్నారని నిలదీశారు. రాష్ట్ర అభివృద్ధి కోసం భూములు ఇచ్చిన రైతన్నలను కూడా వదలకుండా, దోపిడీకి గురిచేస్తున్న కాంగ్రెస్ పార్టీ తీరు సిగ్గుచేటని దుయ్యబట్టారు.

## రిజర్వేషన్లు అమలు తర్వాతే ఎన్నికలు నిర్వహించాలి



**న్యూస్ డెస్క్, 02 జులై (కెరటం న్యూస్):** 40 శాతం బీసీ రిజర్వేషన్లు ఆమోదం పొందిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. బుధవారం ఖమ్మంలో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత విలేకర్లతో మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకు వచ్చేందుకు జులై 17వ తేదీన రైలు రోకో కార్యక్రమానికి పిలుపు నిచ్చామని తెలిపారు. ఈ రైలు రోకోలో అత్యధిక సంఖ్యలో పాల్గొని.. బీసీ రిజర్వేషన్లు ఉద్యమానికి మద్దతు తెలపాలంటూ ఖమ్మం జిల్లా ప్రజలకు ఈ సందర్భంగా ఆమె పిలుపు నిచ్చారు.

ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్క బీసీ బిడ్డ పాల్గొనాలన్నారు. బీసీ రిజర్వేషన్ల అంశంలో కేంద్రాన్ని ఒప్పించే బాధ్యత తెలంగాణ రాష్ట్ర నూతన బీజేపీ అధ్యక్షుడిగా ఎన్నికైన రామచందర్‌రావుదే బాధ్యత అని కవిత స్పష్టం చేశారు. ఖమ్మం జిల్లా అంటేనే ఉద్యమాల ఖిల్లా అని గుర్తు చేశారు. అయితే వైరా నియోజకవర్గంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలపై అక్రమ కేసులు పెడుతున్నారంటూ కాంగ్రెస్ ప్రభుత్వంపై మండిపడ్డారు.

ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీల గురించి ఆలోచించండి.. అంతేకానీ బీఆర్ఎస్ నేతలపై అక్రమ కేసుల గురించి కాదంటూ కాంగ్రెస్ పార్టీ నేతలకు కవిత చురకలంటించారు. పోలవరం – బనకచర్ల నీటి విషయంలో ఖమ్మం జిల్లాలోని ముగ్గురు మంత్రులు మాట్లాడాలని ఈ సందర్భంగా కవిత డిమాండ్ చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ ఇస్తామని అనేక సభలలో ఆ పార్టీ నేతలు హామీలు ఇచ్చారని గుర్తు చేశారు.

వైరా మాజీ ఎమ్మెల్యే మదన్‌లాల్ మరణం బీఆర్ఎస్ పార్టీతోపాటు ఖమ్మం జిల్లాకు తీరని లోటన్నారు. మదన్ లాల్ కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నానని చెప్పారు. మదన్‌లాల్ కుటుంబానికి తమ పార్టీ అండగా ఉంటుందని ఈ సందర్భంగా కవిత భరోసా ఇచ్చారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా రైలు రోకోకు బీఆర్ఎస్ పార్టీ పిలుపు నిచ్చింది. అందులోభాగంగా ఇటీవల అందుకు సంబంధించిన పోస్టర్‌ను ఎమ్మెల్సీ కవిత విడుదల చేశారు.

## రాష్ట్రాన్ని భ్రష్టుపట్టించిన రేవంత్

### ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ ఫైర్



**ఖమ్మం బ్యూరో, 02 జులై (కెరటం న్యూస్):** తెలంగాణ రాష్ట్రాన్ని అధికారం లోకి వచ్చిన అతి కొద్ది రోజుల్లోనే బ్రష్టు పట్టించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని తెలంగాణ ప్రజలు క్షమించరని ఎమ్మెల్సీ, బీఆర్ఎస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు తాత మధుసూదన్ విమర్శించారు. నేలకొండపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్సీ, ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్.

కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో ఎన్నో హామీలు ఇచ్చి ఏ ఒక్క హామీ కూడా పూర్తిగా అమలు చేయలేని దౌర్భాగ్య పరిస్థితిలో ఉంది. స్వాతంత్రం వచ్చిన తరువాత ఇంత తొందరగా బ్రష్టు పట్టిన ప్రభుత్వం తెలంగాణా కాంగ్రెస్ ప్రభుత్వం ముగ్గురు మంత్రులు ప్రాతినిధ్యం వ్యవహరిస్తున్న ఈ జిల్లాకి, వారు ఉద్ధరించింది కూడా ఏమి లేదు. కేసీఆర్ తెలంగాణ వచ్చిన తరువాత భక్త రామదాసు ప్రాజెక్ట్ ను రికార్డు టైమ్ లో మొదటగా పూర్తి చేశారు. 67లక్షల ఎకరాలకు నీళ్లు ఇవ్వాలని సీతా రామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ ప్రారంభించి 90శాతం పనులు పూర్తి చేస్తే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత ఒక తట్టెడు మట్టి కూడా తీయని కాంగ్రెస్ ప్రభుత్వం. సీతారామ ప్రాజెక్ట్ కు కావలసిన నిధులు సమకూర్చి సత్వరమే ప్రాజెక్ట్ పనులు పూర్తి చేసి ఖమ్మం జిల్లా రైతులకు నీళ్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాను. గ్రామాలలో సర్పంచులు లేరు, పారిశుధ్యం పడకేసింది. వర్షా కాలంలో ప్రజలు విషజ్వరాలతో ఇబ్బందులు పడకుండా కావలసిన మందులు అందుబాటులో ఉంచాలని మరియు నిధులు సత్వరమే మంజూరు చేయాలని డిమాండ్ చేస్తున్నాను. ఈ ప్రభుత్వం వచ్చిన రెండు సంవత్సరాల నుండి కాళేశ్వరం ప్రాజెక్ట్ పై ఏదో యొక్క బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారు, కమిషన్ గొడవ పెడితే కానీ కేబినెట్ మినిట్స్ ఇస్తామని ఒప్పుకున్నారు. మీడియా ముసుగులో కొంతమంది తెలంగాణ వ్యతిరేకులు కేసీఆర్ గారి కుటుంబం పై పిచ్చి రాతలు రాస్తున్నారు. కేటీఆర్ పై తప్పుడు ఆరోపణలు చేస్తూ, పిచ్చి పిచ్చి థంబ్నైల్స్ పెడుతూ విష ప్రచారం చేస్తున్న మీడియా ఒళ్ళు దగ్గర పెట్టుకుని వ్యవహరించాలని హెచ్చరిస్తున్నాను. మీ టీఆర్పీ ల కోసం ఇటువంటి పిచ్చి వేషాలు వేస్తే, మా బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు చూస్తూ ఊరుకోరు..

ఈ మీడియా సమావేశంలో నేలకొండపల్లి బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, మండల నాయకులు నంబూరు సత్యనారాయణ, కోటి సైదిరెడ్డి, కోటి శ్రీనివాసరావు, మరికంటి రేణుబాబు, అనగాని నరసింహారావు, వాజిద్, ఎలమంద, తదితర నాయకులు పాల్గొన్నారు.

## సీఎం ఇచ్చిన మాట ప్రకారం బాధిత కుటుంబాలను ఆదుకుంటాం: మహేశ్ కుమార్ గౌడ్



**న్యూస్ డెస్క్, 02 జులై (కెరటం న్యూస్):** సిగాచి పరిశ్రమ ప్రమాద స్థలాన్ని ఏఐసీసీ ఇంఛార్జ్ మీనాక్షి నటరాజన్, టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, జగ్గారెడ్డి, ఇతర కాంగ్రెస్ నేతలు పరిశీలించారు. ప్రమాదం ఎలా జరిగిందో మీనాక్షి నటరాజన్‌కు మంత్రి దామోదర రాజనరసింహ వివరించారు. ఈ సందర్భంగా మహేశ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ... సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం బాధిత కుటుంబాలను ఆదుకుంటామని పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. మరికొన్ని డెడ్ బాడీలను గుర్తించాల్సి ఉందన్నారు.

స్టేట్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్, సెంట్రల్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ డిపార్ట్‌మెంట్ సహాయకచర్యల్లో పాల్గొంటున్నాయని చెప్పారు. ఇప్పుడు ఫ్యాక్టరీలోకి పంపిస్తే పని జరగదు కాబట్టి ఆంక్షలు విధించినట్టు తెలిపారు. ఏదేమైనా సీఎం ఇచ్చిన మాట ప్రకారం బాధిత కుటుంబాలను ఆదుకుంటామని హామీ ఇచ్చారు. చనిపోయిన వారి కుటుంబాలను వారి పిల్లలను ఆదుకునే బాధ్యత ప్రభుత్వానిదని చెప్పారు. అందరినీ ఆదుకుంటామని ఓపిక పట్టాలని కోరారు. పేలుడు ఘటనపై రాహుల్ గాంధీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారన్నారు. కాంగ్రెస్ రాష్ట్ర ఇన్ ఛార్జ్ మీనాక్షి నటరాజన్‌ను పంపించారని, ఢిల్లీ నుండి హుటాహుటిన వచ్చి ఆమె ఘటనాస్థలాన్ని పరిశీలించారని చెప్పారు.

## అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా జమ్ముల..



ఖమ్మం , 02 జులై (కెరటం న్యూస్): ఖమ్మం జిల్లా మొదటి అదనపు జిల్లా జడ్జి కోర్టు అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా జమ్ముల శరత్ కుమార్ రెడ్డిని జీఓ ఆర్ టీ నెంబరు 570 ద్వారా నియమించడం జరిగింది. డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ సాంబశివరెడ్డి నుండి ఉత్తర్వుల పత్రంను అందుకున్న శరత్ కుమార్ రెడ్డి 1999 నుండి ఖమ్మం జిల్లా కోర్టు నందు న్యాయవాదిగా ప్రాక్టీస్ చేయుచున్నారు సీనియర్ న్యాయవాది నిరంజన్ రెడ్డి వద్ద కొంతకాలం జూనియర్ గా పనిచేశారు మరియు 2001లో ఖానాపురం హవేలీ ఎంపీటీసీగా, 2005 సంవత్సరంలో సహాయ ప్రభుత్వ న్యాయవాది గా తదుపరి ప్రభుత్వ న్యాయవాదిగా ఖమ్మం జిల్లా కోర్టు నందు మరియు ఖమ్మం జిల్లా కాంగ్రెస్ లీగల్ సెల్ చైర్మన్ గా కూడా పనిచేసారు. పదవ తరగతి వరకు ఎన్ ఎస్ పీ కాలనీ ప్రభుత్వ పాఠశాల యందు ఇంటర్మీడియట్ నాగులవంచ ప్రభుత్వ జూనియర్ కళాశాల యందు డిగ్రీ ఖమ్మం ఎస్సార్ అండ్ బిజీఎన్ఆర్ ప్రభుత్వ కళాశాల యందు న్యాయ శాస్త్రం మానేరు కళాశాల ఖమ్మం నందు పూర్తి చేశారు తన నియామకం కొరకు ఆదేశించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కకి, మంత్రి తుమ్మల నాగేశ్వరావుకి, పొంగులేటి శ్రీనివాస రెడ్డికి, సహకరించిన జిల్లా పార్టీ అధ్యక్షులు పువ్వాళ దుర్గాప్రసాద్ కి, ప్రభుత్వ పెద్దలకు, అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు, శరత్ కుమార్ రెడ్డి నియామకం పట్ల సీనియర్, జూనియర్, మహిళా న్యాయవాదులు అభినందనలు తెలిపారు.

## విచ్చలవిడిగా పెరుగుతున్న దొంగతనాలు

### కోళ్లను కూడా వదలని దొంగలు

### భయభ్రాంతులకు గురవుతున్న గ్రామస్తులు



చంద్రుగొండ, 02 జులై (కెరటం న్యూస్): కోళ్లను దొంగలించేందుకు యత్నించిన దొంగలు గ్రామస్తులను చూసి పారిపోయిన ఘటన మండల పరిధిలో చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరణ ప్రకారం... మండల పరిధిలోని తిప్పనపల్లి గ్రామంలో సుమారు పది ఇళ్లల్లో ఉన్న 100 నాటు కోళ్లను దొంగలించేందుకు దొంగల ముఠా యత్నించింది. ఇళ్లల్లో నుంచి దొంగలించిన కోళ్లను పక్కనే ఉన్న ఓ ప్రార్థన మందిరంలోని బాత్రూములలో వేశారు. వాటన్నిటిని ఎత్తుకెళ్లే క్రమంలో గ్రామస్తులు రావడంతో అది గమనించిన దొంగలు కోళ్లను వదిలి అక్కడి నుంచి పారిపోయారు. ఈ విషయం గ్రామం మొత్తం పాకడంతో గ్రామస్తులు హడలెత్తిపోయారు గ్రామంలో ఇప్పటివరకు ఇలాంటి దొంగతనం జరగలేదని. ఒకేసారి ఇన్ని కోళ్లను తీసుకెళ్లడానికి వచ్చిన వారు మామూలు దొంగలు కాదని ఇది పెద్ద ముఠా అయి ఉంటుందని గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు. అసలు వచ్చినవారు కోళ్ల కోసం వచ్చారా లేక ఇంకేమైనా చేయడానికి వచ్చారా అంటూ గ్రామస్తులు భయభ్రాంతులకు గురవుతున్నారు. ఈ విషయంపై పోలీసులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వచ్చిన వారిని పట్టుకుని విచారించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రుర్ టీచర్స్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు




తొర్రుర్, 02 జులై (కెరటం న్యూస్): లయన్స్ క్లబ్ ఆఫ్ టీచర్స్ అధ్యక్షులు ఎద్దు వెంకన్న ఆధ్వర్యంలో వివిధ రకాల సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. మొదటగా తొర్రూర్ లోని శివాలయంలో నూతన కార్యవర్గ సభ్యులు పూజలు నిర్వహించి ప్రతిరోజు ఆ ఈశ్వరుని పూజ కోసం సంవత్సరానికి సరిపోను పూజా సామాగ్రిని అందించడం జరిగింది. అదేవిధంగా పూజారిని నూతన వస్త్రాలతో సత్కరించడం జరిగింది. జాతీయ వైద్యుల దినోత్సవ సందర్భంగా తొర్రుర్ పట్టణంలో ప్రజలకు విశేష సేవలు అందిస్తూ ప్రజల ఆరోగ్యంలో ముఖ్యపాత్ర పోషిస్తున్న ప్రముఖ వైద్యులను సత్కరించడం జరిగింది మొదటగా డాక్టర్ ఉపేందర్ ని అదేవిధంగా లయన్ డాక్టర్ పి కిరణ్ కుమార్ ని అదేవిధంగా డాక్టర్ అలువాల విజయ్ కుమార్ ని అదేవిధంగా డాక్టర్ కార్తీక్ మరియు మిథాలీ ముఖర్జీ దంపతులను మరియు తొర్రూర్ లో నూతనంగా విచ్చేసిన ఎండి ఫిజీషియన్ డాక్టర్ సురేష్ నాయక్ ని శాలువాతో ఘనంగా సత్కరించి సీట్లు పంచిపెట్టి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీచర్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి ఇల్లందుల శ్రీనివాస్ కోశాధికారి తోట రమేష్ పూర్వ అధ్యక్షులు చింతల సురేష్ , రాయిపెల్లి యాకయ్య అదేవిధంగా పూర్వ ప్రధాన కార్యదర్శి వెళిదే సురేష్ తదితరులు పాల్గొన్నారు.




# జాతీయ సమ్మెకు మద్దతు

## తెలంగాణ గిరిజన సంఘం



హైదరాబాద్ బ్యూరో, 02 జులై (కెరటం న్యూస్): కేంద్రంలో బిజెపి అవలంబిస్తున్న కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా కార్మిక,రైతు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జులై 9 న దేశవ్యాప్తంగా జరుగుతున్న సార్వత్రిక సమ్మెకు తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ సంపూర్ణ మద్దతు తెలియజేస్థూ గిరిజన హక్కులను కాపాడుకుందాం అనే డిమాండ్ తో గిరిజనులు పాల్గొనాలని రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎం.ధర్మ నాయక్, ఆర్ శ్రీరాం నాయక్ లు ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం కార్మిక రైతు ప్రజా వ్యతిరేక విధానాలతో పాటు రాజ్యాంగంలో గిరిజనులకు కల్పించిన హక్కులు, చట్టాలను కాలరాస్తోందని ఆరోపించారు. లేబర్ కోడ్ ల పేరుతో కార్మిక హక్కులను సమాధి చేస్తూ మరోవైపు దేశ వ్యవసాయ రంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసే విధంగా నూతన రైతు చట్టాలను ప్రవేశ పెడుతూ అంబానీ ఆదానీ లాంటి బడా కార్పొరేట్ సంస్థలకు మేలు చేకూరుస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రపంచవ్యాప్తంగా కార్మికులు పోరాడి సాధించుకున్న 8 గంటల పని విధానాన్ని 12 గంటల పని విధానంగా చట్టాల్లో మార్పులు చేస్తోందని విమర్శించారు.



ఇప్పటికే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 12 గంటల పని విధానాన్ని ప్రవేశపెట్టాలని నూతన పాలసీని రూపొందించిందని అన్నారు. బిజెపి, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో కార్మికులు, శ్రామికులను బానిసలుగా మార్చే విధంగా కుట్రలు చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కోట్లాదిమంది గిరిజనులు, దళితులు, బలహీనవర్గాలు, పేదలు ఆధారపడి జీవిస్తున్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పూర్తిగా రద్దు చేయాలనే కుట్రతో 2025 బడ్జెట్లో గతంలో ఎన్నడు లేని విధంగా కోత పెట్టిందని విమర్శించారు. తరతరాలుగా అటవీ, పోడు భూముల పై ఆధారపడి జీవిస్తున్న ఆదివాసీ గిరిజనులను అడవుల నుండి బలవంతంగా గెంటి వేసే విధంగా అటవీ సంరక్షణ నియమాల చట్టం 2023 పేరుతో తీసుకొచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణలో జీవో నెంబర్ 49 పేరుతో రాష్ట్ర ప్రభుత్వం వేలాది మంది ఆదివాసి గిరిజనులను అడవుల నుండి బలవంతంగా గెంటివేసేందుకు పూనుకుందని అన్నారు. భారత రాజ్యాంగంలో ఆదివాసి గిరిజనులకు ఉన్న హక్కులతో పాటు 5, 6 వ షెడ్యూల్ ప్రాంత హక్కులు, చట్టాలపై దాడిని తీవ్రతరం చేసిందని అన్నారు. శతాబ్దాలుగా ఆదివాసీ గిరిజనులు ఆచరిస్తూ వస్తున్న సంస్కృతి, ఆహార అలవాట్లు, ఆచారాలపై మూక దాడులు చేస్తూ బిజెపి పాలిత రాష్ట్రాల్లో ఆర్ఎస్ఎస్, విశ్వహిందూ పరిషత్ వంటి సంస్థలు హత్యలకు పాల్పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. భారత రాజ్యాంగాన్ని రద్దుచేసి మనుస్మృతిని ప్రవేశపెట్టాలనే ఉద్దేశంతోనే ఆర్ఎస్ఎస్ ప్రధాన కార్యదర్శి దత్తాత్రేయ హొసభలే సోషలిస్టు, సెక్యులరిజం అనే మౌలిక సూత్రాలను రాజ్యాంగం నుండి తొలగించాలనే వ్యాఖ్యలు చేశారన్నారు. గత పది సంవత్సరాలు కాలంలో కేంద్ర ప్రభుత్వం రిజర్వేషన్లను క్రమంగా నిర్వీర్యం చేసి రద్దు చేయాలనే కుట్రలో భాగంగానే ప్రభుత్వ రంగంలోని సంస్థలను కార్పొరేట్ సంస్థలకు కట్టబెడుతోందని అన్నారు. ఆదివాసి గిరిజన సంస్కృతి పై మనువాద సంస్కృతిని బలవంతంగా రుద్ది హైందవీకరించేందుకు పూనుకుందన్నారు. ఇటువంటి నేపథ్యంలో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలపై కార్మిక రైతు ప్రజా సంఘాలు జులై 9 న చేపట్టిన సార్వత్రిక సమ్మెలో భాగంగా గ్రామాలు, మండలాలు, పట్టణాలు, జిల్లా కేంద్రాల్లో పెద్ద ఎత్తున జరుగుతున్న ప్రదర్శనలో గిరిజన హక్కుల సాధన కోసం గిరిజనులు, గిరిజన సంఘాలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# ప్రతి నాయకునికి క్రమశిక్షణ ఎంతో ముఖ్యం

### వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

### ఖర్గే పర్యటన విజయవంతం పై కాంగ్రెస్ శ్రేణులకు దిశా నిర్దేశం



ఖమ్మం టౌన్, 02 జులై (కెరటం న్యూస్): రాజకీయాల్లో ఉండాలనుకున్న ప్రతి నాయకునికి, ప్రతి కార్యకర్త కు క్రమశిక్షణ ఎంతో ముఖ్యమని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో బుధవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ అధ్యక్షతన పట్టణ,మండల,గ్రామ బూత్ స్థాయి అధ్యక్షులతో మల్లిఖార్జున ఖర్గే హైదరాబాద్ పర్యటన విజయవంతం పై దిశా నిర్దేశ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తో పాటు పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురామి రెడ్డి, ఖమ్మం జిల్లా ఇన్చార్జులు టిపిసిసి మాజీ అధ్యక్షులు డాక్టర్ శ్రవణ్ కుమార్ రెడ్డి, శ్రీ చక్కిలం రాజేశ్వర్ రావు, దైద రవీందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా తుమ్మల నాగేశ్వరావు మాట్లాడుతూ..... ఏ స్థాయి నాయకుడైన ప్రజాభిమానం పొందాలంటే ముందుగా క్రమశిక్షణ అలవర్చుకోవాలని క్రమశిక్షణ లేకుండా ఏ వ్యవస్థలోనైనా రాణించడం కష్టమని తెలిపారు. జై భీం, జై బాపు, జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా అఖిల భారత కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ఈ నెల 4వ తేదీన హైదరాబాద్ రానున్నారని తెలియజేశారు. ఖమ్మం జిల్లా నుండి అన్ని నియోజక వర్గాల్లో పట్టణ స్థాయి నుండి బూత్ స్థాయి అధ్యక్షులు వరకూ ఒకరికి ఒకరు సమన్వయ పరచుకొని జిల్లా నుండి భారీగా తరలి ఖర్గే పర్యటనను విజయవంతం చేయాలని కోరారు. రాజ్యాంగ ఆవశ్యకతను మారుమూల గ్రామాల్లోకి చేరవేయడమే లక్ష్యంగా ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ జై భీమ్, జై బాపు జై సంవిధాన్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని అన్నారు. ఇందులో భాగంగానే పార్టీలో కొత్తగా కార్యవర్గ కమిటీలను కూడా నిర్ణయించడం జరుగుతుందని తెలిపారు. జిల్లా నుండి బస్సులను ఏర్పాటు చేస్తున్నామని అత్యధిక మంది కార్యకర్తలు హాజరయ్యే విధంగా డివిజన్ బూత్ స్థాయి అధ్యక్షులు కృషి చేయాలని తెలిపారు. అంతేకాకుండా నేడు రాష్ట్రంలో బీఆర్ఎస్ తన మనుగడను కాపాడుకునే ప్రయత్నం చేస్తుందని అందుకు కోసం కాంగ్రెస్ పై తప్పుడు ఆరోపణలు దిగిందని విమర్శించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. పోలవరం బనకచర్ల ప్రాజెక్ట్ లపై బీర్ఎస్ చేసే ఆరోపణల్లో ఎలాంటి వాస్తవం లేదని సెంటిమెంట్ తో మరో మారు రాష్ట్రంలో అలజడి సృష్టించాలని చూస్తున్నారని విమర్శించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా నేడు తెలంగాణలో సంక్షేమ పథకాలు అమలు అవుతున్నాయని అన్నారు. అనంతరం ఎంపీ రఘురామిరెడ్డి, టీపీసీసి మాజీ అధ్యక్షులు శ్రావణ్ కుమార్ రెడ్డి, శ్రీ చక్కిలం రాజేశ్వర్ రావు, దైద రవీందర్ లు మాట్లాడుతూ.... ఖమ్మం అంటేనే కాంగ్రెస్ అని రాష్ట్రంలో ఏ జిల్లా లో రాని మెజారిటీ ఖమ్మం జిల్లా నుండే వచ్చిందని అదే ఉత్సాహంతో 4వ తేదీన హైదరాబాద్ లో జరిగే ఖర్గే పర్యటన విజయవంతం చేయాలని కోరారు. అనంతరం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్. రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర్ రావు, నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహమ్మద్ జావేద్ లు మాట్లాడుతూ జై బాపు జై భీమ్ జై సంవీధాన్ అనే కార్యక్రమం ద్వారా ఈ దేశానికి ఒక గొప్ప సందేశాన్ని ఇవ్వబోతున్నామని దాన్లో భాగంగానే అఖిల భారత కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే హైదరాబాదులో పర్యటించనున్నారని అన్నారు. పట్టణ,డివిజన్, మండల, గ్రామ బూతు స్థాయి అధ్యక్షులు చురుకుగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు మాజి శాసనమండలి సభ్యులు బాలసాని లక్ష్మీనారాయణ, నగర వర్కింగ్ ప్రెసిడెంట్ నాగండ్ల దీపక్ చౌదరి, మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయ ఇంచార్జి తుమ్మూరు దయాకర్ రెడ్డి, ఖమ్మం బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షులు యర్రం బాలగంగాధర్ తిలక్, జిల్లా అనుబంధ సంఘ అద్యక్షులు కొత్తా సీతారాములు, దొబ్బల సౌజన్య, మొక్కా శేఖర్ గౌడ్, బొడ్డు బొందయ్య, సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, సయ్యద్ గౌస్, రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి యడ్లపల్లి సంతోష్, మిక్కిలినేని నరేంద్ర, సాధు రమేష్ రెడ్డి,నగర ఓబీసీ, ఐ యన్ టి యు సి, మైనారిటీ అధ్యక్షులు బాణాల లక్ష్మణ్, నరాల నరేష్, షేక్ అబ్బాస్, జిల్లా లోని అన్ని మండలాల నుండి విచ్చేసిన బ్లాక్, మండల, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



# ప్రతి నెలా భార్య, కూతురుకు 4 లక్షలు ఇవ్వండి.. క్రికెటర్ షమీకి హైకోర్టు ఆదేశం



కోల్‌కతా ,02 జూలై (కెరటం న్యూస్): టీమిండియా క్రికెటర్ మొహమ్మద్ షమీ కి.. కోల్‌కతా హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. భార్య హసిన్ జహాన్‌తో పాటు కూతురికి ప్రతి నెలా నాలుగు లక్షలు ఇవ్వాలని కోర్టు ఆదేశించింది. మెయింటేనెన్స్‌లో భాగంగా ఆ అమౌంట్ ఇవ్వాలని కోర్టు తన తీర్పులో పేర్కొన్నది. భార్యకు నెలా 1.5 లక్షలు, కూతురుకు 2.5 లక్షలు ఇవ్వాలని కోర్టు తన తీర్పులో స్పష్టం చేసింది. జస్టిస్ అజయ్ కుమార్ ముఖర్జీ బెంచ్ ఈ తీర్పును వెలువరించింది.

హసిన్ జహాన్ కోర్టులో పిల్ దాఖలు చేసింది. ప్రతి నెలా నాలుగు లక్షల మెయింటేనెన్స్ ఇవ్వడం వల్ల వాళ్లకు ఆర్థిక స్థిరత్వం ఏర్పడుతుందని కోర్టు తన ఆదేశాల్లో పేర్కొన్నది. జూలై ఒకటో తేదీన ఈ తీర్పు వెల్లడైంది. తాము ఇచ్చిన ఆదేశాలతో పాటు కూతురు చదువు కోసం లేదా ఇతర ఖర్చుల కోసం షమీ డబ్బులు ఇవ్వవచ్చు అని కూడా కోర్టు తెలిపింది.

2023లో ఇదే కేసులో జిల్లా సెషన్స్ కోర్టును జహాన్ ఆశ్రయించింది. భార్యకు 50వేలు, కూతురికి 80 వేలు ఇవ్వాలని సెషన్స్ కోర్టు ఆదేశించింది. అయితే ఆ తీర్పును సవాల్ చేస్తూ హైకోర్టును జహాన్ ఆశ్రయించింది. ప్రతి నెలా తనకు ఏడు లక్షలు, కూతురికి మూడు లక్షలు ఇవ్వాలని జహాన్ కోర్టులో పిటీషన్ వేసింది.

హసిన్ జహాన్‌ను 2014లో షమీ పెళ్లి చేసుకున్నాడు. పెళ్లికి ముందు ఆమె మోడల్‌గా, కోల్‌కతా నైట్ రైడర్స్ చీర్‌లీడర్‌గా చేసింది. 2015లో ఆ జంటకు కూతురు పుట్టింది. షమీ గృహహింసకు పాల్పడుతున్నట్లు 2018లో ఆమె కేసు పెట్టింది. వరకట్న వేధింపుల కేసు కూడా దాఖలు చేసిందామె. మ్యాచ్ ఫిక్సింగ్‌కు పాల్పడినట్లు ఆరోపించింది. పాకిస్థానీ మహిళ నుంచి డబ్బులు తీసుకున్నట్లు ఆమె తన పిటీషన్‌లో పేర్కొన్నది. తన భర్త మెయింటేనెన్స్ ఖర్చులు ఇవ్వడం లేదని జహాన్ తన ఫిర్యాదులో ఆరోపించింది.

# జింబాబ్వేకు 'కోడి' దెబ్బ..

## అరంగేట్రంలోనే అదరగొట్టిన దక్షిణాఫ్రికా పేసర్!



స్పోర్ట్స్ న్యూస్ ,02 జూలై (కెరటం న్యూస్): సౌతాఫ్రికాకు ఓ కొత్త స్టార్ ప్లేయర్ దొరికేశాడు. జింబాబ్వేతో జరిగిన టెస్ట్ మ్యాచ్ లో అరంగేట్రం చేసిన యువ పేసర్ కోడి యూసుఫ్ తన బౌలింగ్‌తో అదరగొట్టేశాడు. తన బౌలింగ్ తో బ్యాట్స్‌మెన్‌ను బెంబేలెత్తించి ఏకంగా మూడు వికెట్లు తీశాడు. తన బౌలింగ్ చూస్తుంటే సౌతాఫ్రికా దిగ్గజ పేసర్ డేల్ స్టెయిన్ గుర్తుకు వస్తున్నాడని అభిమానులు అంటున్నారు. మరి ఈ కోడి యూసుఫ్ ఎవరు? అతని బ్యాక్‌గ్రౌండ్ ఏంటో వివరంగా తెలుసుకుందాం. కోడి యూసుఫ్ రాకతో సౌతాఫ్రికా టీం బౌలింగ్ విభాగానికి కొత్త బలం వచ్చి చేరింది. ఈ 27 ఏళ్ల యువ పేసర్ జింబాబ్వేతో జరిగిన టెస్ట్ మ్యాచ్‌లో ఆరంగేట్రంలోనే అద్భుతంగా బౌలింగ్ వేసి అందరి దృష్టిని తన వైపు తిప్పుకున్నాడు. తన 14 ఓవర్ల స్పెల్‌లో కేవలం 42 పరుగులు ఇచ్చి మూడు కీలక వికెట్లు పడగొట్టాడు. జింబాబ్వే కీలక బ్యాట్స్‌మెన్లు అయిన తకుద్జ్వనషే కైటానో, నిక్ వెల్ష్, వెల్లింగ్‌టన్ మసకద్జాను ఫెవీలియన్‌కు పంపాడు.

సౌతాఫ్రికా తమ మొదటి ఇన్నింగ్స్‌ను 418 పరుగుల వద్ద డిక్లేర్ చేయగా, జింబాబ్వేను 251 పరుగులకే ఆలౌట్ చేయడంలో కోడి యూసఫ్ కీలక పాత్ర పోషించాడు. అతని ఈ బ్లాక్‌బస్టర్ అరంగేట్రం అభిమానులందరినీ ఆకట్టుకుంది. ముఖ్యంగా, అతని బౌలింగ్‌లో దక్షిణాఫ్రికా దిగ్గజ పేసర్ డేల్ స్టెయిన్ ను గుర్తుచేసే కొన్ని అంశాలు కనిపించాయని క్రికెట్ నిపుణులు అంటున్నారు.

# యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్ సీక్వెల్‌లో బాలకృష్ణ!



మూవీ న్యూస్, 02 జులై (కెరటం న్యూస్): తరుణ్ భాస్కర్ దర్శకత్వంలో తెరకెక్కిన యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్ 'ఈ నగరానికి ఏమైంది' . విశ్వక్‌సేన్ , సుశాంత్ రెడ్డి, అభినవ్, వెంకటేశ్ కాకుమాను ప్రధాన పాత్రల్లో నటించిన ఈ సినిమా 2018లో విడుదలై విజయాన్ని సాధించింది. తాజాగా ఈ సినిమా సీక్వెల్‌ను ప్రకటించిన విషయం తెలిసిందే. ఇప్పుడు ఆ సీక్వెల్‌కు సంబంధించి ఓ వార్త సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

ఇందులో అగ్ర కథానాయకుడు బాలకృష్ణ అతిథి పాత్రలో కనిపించనున్నట్లు వార్తలు వస్తున్నాయి. బాలకృష్ణ అంటే తనకు ఎంత అభిమానమో ఇప్పటికే విశ్వక్ పలు సందర్భాల్లో వెల్లడించారు. అలాగే విశ్వక్ నటించిన 'గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి' సెట్స్‌కు బాలయ్య వెళ్లి సర్‌ప్రైజ్ చేసిన విషయం తెలిసిందే. వీరిద్దరి మధ్య మంచి అనుబంధం ఉంది. దీంతో ఇప్పుడు విశ్వక్ సినిమాలో ఆయన అతిథి పాత్రలో కనిపించడం ఖాయమని ఫ్యాన్స్ అనుకుంటున్నారు. దీనిపై అధికారిక ప్రకటన కోసం ఎదురుచూస్తున్నారు.

'ఈ నగరానికి ఏమైంది' ఓటీటీలోనూ ట్రెండ్ సెట్ చేసింది. ఇటీవల దీన్ని రీరిలీజ్ చేయగా ఊహించని కలెక్షన్లను వసూళ్లు చేసింది. దీంతో ఈ సినిమా సీక్వెల్‌ను తీయాలని భావించారు. "ENE' రిపీట్' పేరుతో ఇది రానున్నట్లు తరుణ్ భాస్కర్ ఇటీవల తెలిపారు.

# శిరీష్ నోటి ఫలితం.. 'తమ్ముడు'కి తిప్పలు తెచ్చింది




మూవీ న్యూస్, 02 జులై (కెరటం న్యూస్): శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ నిర్మాణంలో వస్తున్న భారీ బడ్జెట్ చిత్రం "తమ్ముడు". నితిన్ హీరోగా దిల్ రాజు, శిరీష్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి శ్రీరామ్ వేణు దర్శకత్వం వహిస్తున్నారు. లయ, వర్ష బొల్లమ్మ, సప్తమి గౌడ కీలక పాత్రలు పోషిస్తున్నారు. జులై 4న "తమ్ముడు" సినిమా వరల్డ్ వైడ్ గా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. ఇటీవల రిలీజ్ చేసిన థియేట్రికల్ ట్రైలర్ కు సినిమాపై మంచి అంచనాలు పెంచింది.అయితే చిత్ర నిర్మాతలలో ఒకరైన శిరీష్ అనుకోని వివాదంలో వేలు పెట్టారు. ఓ మీడియాతో మాట్లాడుతూ రామ్ చరణ్ నటించిన గేమ్ ఛేంజర్ సినిమా తమకు భారీ నష్టాలు తెచ్చిపెట్టింది. హీరో చరణ్, అలాగే దర్శకుడు శంకర్ కనీసం మమల్ని పలకరించలేదు అని కామెంట్స్ చేసారు . శిరీష్ చేసిన ఈ వ్యాఖ్యలు మెగా ఫ్యాన్స్ ఆగ్రహానికి కారణమైంది. కబడ్దార్ అని లేఖలు విడుదల చేయడంతో మెగా ఫ్యాన్స్ కు క్షమాపణలు చెప్తూ లెటర్ రిలీజ్ చేసారు నిర్మాత శిరీష్. అయితే శిరీష్ చేసిన వ్యాఖ్యలు నితిన్ నటిస్తున్న తమ్ముడికి తిప్పలు తెచ్చాయి. నితిన్ నటిస్తున్న తమ్ముడు సినిమా కేవలం రెండు రోజుల్లో రిలీజ్ కాబోతుంది. ఆ సినిమా ప్రమోషన్స్ కంటే గేమ్ ఛేంజర్ గురించి సోషల్ మీడియాలో చర్చ నడుస్తుంది. అలాగే దిల్ రాజు, శిరీష్ నిర్మించే తమ్ముడును చూడొద్దని మెగా ఫ్యాన్స్ సోషల్ మీడియాలో పోస్ట్ లు చేస్తున్నారు. అసలే హిట్టు లేక ఇబ్బంది పడుతున్న నితిన్ తమ్ముడుపై ఆశలు పెట్టుకుంటే శిరీష్ వాటిని గంగలో కలిపేసాడని ఫీల్ అవుతున్నారు నితిన్ ఫ్యాన్స్.

# ఎన్టీఆర్ - హృతిక్.. డ్యాన్స్ వార్



మూవీ న్యూస్, 02 జులై (కెరటం న్యూస్): అటు ఉత్తరాది ప్రేక్షకులతో పాటు ఇటు దక్షిణాది సినీప్రియులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న సినిమా 'వార్ 2' . అయాన్ ముఖర్జీ తెరకెక్కిస్తున్న ఈ పాన్ ఇండియా చిత్రాన్ని యశ్ రాజ్ ఫిల్మ్స్ సంస్థ నిర్మిస్తున్న సంగతి తెలిసిందే. ఈ స్పై యాక్షన్ థ్రిల్లర్‌లో తారక్ – హృతిక్‌ల మధ్య హెూరాహెూరీ పోరాటాలతో పాటు మంచి డ్యాన్స్ మూమెంట్స్‌తో నిండిన ఓ పాట కూడా ఉండనున్నట్లు చిత్ర బృందం ఇప్పటికే ప్రకటించింది. మేలోనే షూట్ చేయాల్సిన ఆ గీతం హృతిక్ కాలి గాయం కారణంగా ఆలస్యమైంది. ఇప్పుడా పాట చిత్రీకరణ ముంబయిలో మొదలైనట్లు సమాచారం. యశ్‌రాజ్ స్టూడియోస్‌లో సిద్ధం చేసిన ప్రత్యేక సెట్‌లో ఈ షూట్ కొనసాగుతున్నట్లు తెలిసింది . ఈ పాటకు ప్రీతమ్ స్వరాలందించగా.. బాస్కో మార్టిన్ నృత్య దర్శకుడిగా వ్యవహరిస్తున్నట్లు ప్రచారం వినిపిస్తోంది. ఇది సినిమాకి ప్రత్యేక ఆకర్షణగా నిలిచే గీతమవుతుందని సినీవర్గాలు చెబుతున్నాయి. ఈ చిత్ర నిర్మాణానంతర పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఇది ఆగస్టు 14న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుంది.